# AIIMS, Bibinagar signs MoU with ECHO India for capacity building



బీబీనగర్: ఒప్పంద పత్రాలతో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, డీన్ రాహుల్ నారంగ్, ఈకో ఇండియా సంస్థ ఏవీపీ సందీప్ బల్ల

## మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

**బీబీనగర్, న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా బీబీనగర్ ఎయిమ్స్ పనిచేస్తోందని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. దిల్లీకి చెందిన ఈకో ఇండియా సంస్థతో గురువారం ఒప్పందం చేసుకున్నారు. కేంద్ర కుటుంబ వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో రోగులకు అత్యాధునిక వైద్య సేవలందించేందుకు ఈకో ఇండియా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు భాటియా తెలిపారు. సంస్థ ఏవీపీ సందీప్ బల్ల, ఎయిమ్స్ డీన్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, వైద్యులు శ్యామల, గోవింద్, సంగీత పాల్గొన్నారు.

*Source: Eenadu Dated: 07-10-2022*

# ECO INDIA, AIIMS TO WORK ON CAPACITY BLDG

DC CORRESPONDENT
HYDERABAD, OCT. 6

The AIIMS Bibinagar on Thursdays signed an MoU with ECHO India to conduct capacity-building initiatives for the state's health workforce.

The MoU was signed by Prof. Dr Vikas Bhatia, Executive Director, AIIMS Bibinagar, and Dr Sandeep Bhalla, AVP, ECHO India.

It was stated that ECHO India has partnered with the Union Ministry of health, state health missions, municipal corporations, nursing councils as well as leading medical institutes.

# ఆరోగ్య సంరక్షణకు ఎకో ఇండియా సంస్థ కృషి మరువలేనిది

## • ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా



ఒప్పందం చేసుకుంటున్న ఎయిమ్స్ బృందం

బీబీనగర్, అక్టోబర్ 6 : ఆరోగ్య సంరక్షణకు ఎకో ఇండియా కృషి మరువలేనిదని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా అన్నారు. మండలం లోని ఎయిమ్స్‌తో ఎకో ఇండియా సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైమరీ హెల్త్ కేర్ సిస్టం లోని కార్యకర్తలకు మెరుగైన పద్ధతులు నేర్పించడానికి సంస్థ కృషి చేస్తుందన్నారు. ఎకో ఇండియా సంస్థ భారత మంత్రిత్వ శాఖ, స్టేట్ ఎన్‌హెచ్‌ఎం, మున్సిపల్ కార్పొరేషన్, నర్సింగ్ కౌన్సిల్, మెడికల్ ఇనిస్టిట్యూట్స్, ఎన్ఐహెచ్ఏఎన్ఎస్, ఎన్ఐటీఆర్డీ, ఎన్ఐసీపీఆర్, టాటా మెమోరియల్, పీజీఐఎంఈఆర్, సంస్థలతో కలిసి పని చేస్తుందన్నారు. ఎకో ఇండియా ఆధ్వర్యంలో 30 రకాల వ్యాధులకు సంబంధించి హెల్త్‌కేర్ వర్కర్స్‌కు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సందీప్ భల్లా, అసోసియేట్ ప్రొఫెసర్ శ్యామల పాల్గొన్నారు.

